క్లుప్తంగా

సన్మానం



సీఐని సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జె.మోహన్ బాబును బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు సభ్యులతో ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా సీఐకు ట్రస్ట్ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. ట్రస్ట్ ద్వారా చేస్తున్న సామాజిక సేవలను సీఐ తెలుసుకుని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కె.నాగేంద్ర బాబు, హెడ్ కానిస్టేబుల్ హెచ్.వరద బాబు, కానిస్టేబుల్ ఎ.రాంమోహన్, ట్రస్ట్ సభ్యులు సీహెచ్.ప్రవళిక, పి.వేణు, కె.సైదులు, పడిశాల వీరస్వామి, కె.కాశయ్య, సీతారాములు, జి.చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



మాట్లాడుతున్న సత్యనారాయణ

నేలకొండపల్లి: స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఎన్‌జీఆర్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరంలో 322 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది కొల్లి సత్యనారాయణ మాట్లాడారు... పేదలకు వైద్య సేవలు అందిస్తున్న సంస్థ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ ట్రస్ట్ చైర్మన్ బుగ్గవీటి సరళ, ఫౌండేషన్ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు, జనరల్ సెక్రటరీ కెవీ.రెడ్డి, జీ.నాగేశ్వరరావు, కట్టికోల వెంకటేశ్వర్లు, గుత్తా లక్ష్మినర్సయ్య, కొంగర నారాయణ, ఈగ అనిల్‌కుమార్, బెల్లం లక్ష్మి, రచ్చా నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దండా సూర్యానారాయణ, చెరువు నరసింహారావు, జమాల్‌సాహెబ్, రహీం, బండి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న నాగరాజు

నేలకొండపల్లి: యువత క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు అన్నారు. మండలంలోని రాయగూడెంలో యువతకు తన సొంత ఖర్చులతో క్రికెట్ కిట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు బోయిన వేణు, నంబూరి నరేష్, సోమనబోయిన సాయినవీన్, బోయిన రేణుకరావు, గాలం వీరబాబు, లింగం వేణుగోపాల్, వినయ్, పిట్టల గోపి, నంబూరి రాఘవేంద్ర, కాలంగి గణేష్, కళ్యాణ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	హిట్: ద థర్డ్ కేస్
వినోద	# సింగిల్
సాయిరాం	ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్
ఆదిత్య	యమదొంగ
శ్రీనివాస	ఎలెవన్, దేశముదురు

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	18	బచ్చలికూర	4
వంకాయ	30		20
బెండకాయ	26	పాలకూర	4
పచ్చిమిర్చి	36		20
కాకర	56	చుక్కకూర	3
బీర	50		20
దొండ	24	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	96	గోంగూర	4
గోరుచిక్కుడు	46		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	35		20
ఆలుగడ్డ	28	కొత్తిమీర	1
చామగడ్డ	40		30
క్యారెట్	44	పుదీన	1
బీట్‌రూట్	30		20
క్యాప్సికం	56	-ఖమ్మం వ్యవసాయం	

దరఖాస్తుల స్వీకరణతోనే సరి..

పరిష్కారం కాని రెవెన్యూ సమస్యలు

- కేఎంసీ గ్రీవెన్స్, రెవెన్యూ మేళాల్లో పదుల సంఖ్యలో ఫిర్యాదులు
- డబుల్ అసెస్‌మెంట్లతో ఆందోళన
- ఏళ్లు గడుస్తున్నా పరిష్కారం చూపని అధికారులు



ఇటీవల బల్లేపల్లిలో నిర్వహించిన రెవెన్యూ మేళాలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు (ఫైల్)

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరపాలకంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలు మెండుగానే ఉంటాయి. వీటి పరిష్కారానికి ప్రజలు నిత్యం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటారు. వినతులు అందించి సమస్యలను పరిష్కరించాలని వేడుకొంటున్నా అధికారులు మాత్రం స్పందించడం లేదనే విమర్శలున్నాయి. ప్రధానంగా రెవెన్యూ విభాగం అధికారులు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. మ్యుటేషన్లు, డబుల్ అసెస్‌మెంట్ తొలగింపు, అధిక పన్నుల విధింపు సమస్య పరిష్కారం, ఇంటి నంబర్ల కేటాయింపు వంటి వాటిపై అధికారులు జాప్యం చేస్తున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రజలు కేఎంసీలో జరిగే గ్రీవెన్స్‌లో, రెవెన్యూ మేళాలో దరఖాస్తులు చేసుకున్నా పరిష్కారం కావడం లేదని తెలుస్తోంది. రెండు నెలల క్రితం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం రెవెన్యూ విభాగ సమస్యల పరిష్కారానికి 15వ డివిజన్‌లో రెవెన్యూమేళాను ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ మేళా ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారే తప్ప వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోలేదనే విమర్శలున్నాయి.

నామమాత్రంగానే మేళాలు..

గతంతో పోలిస్తే కేఎంసీలోనే కీలకంగా ఉన్న రెవెన్యూ విభాగానికి అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సంఖ్య సరిపడానే ఉంది. ఇక కొందరు ఉద్యోగులు వారికి సహాయకులుగా ఇద్దరు ముగ్గురిని ఏర్పాటు చేసుకున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, సిబ్బంది ఉన్న ఈ విభాగంలో సమస్యల పరిష్కారంలో మాత్రం వెనుకపడుతోంది. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు రెవెన్యూ మేళాలను ఏర్పాటు చేయిస్తున్నారు. ఆ మేళాలో సదరు ఉద్యోగులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడమే తప్ప వాటిని పరిష్కరించిన దాఖలాలు కనిపించడం లేదనే విమర్శలున్నాయి. ఇక ప్రతీ సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌లో 20 నుంచి 30 ఫిర్యాదులు అందితే వాటిలో 15 నుంచి 25 వరకు రెవెన్యూ విభాగం సమస్యలే ఉంటాయి. కమిషనర్ అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించినా వాటిపై కదలిక ఉండటం లేదు. దీనిపై అధికారులను వివరణ కోరగా.. ఫిర్యాదులు వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, డబుల్ అసెస్‌మెంట్ తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

డబుల్ డిస్టర్బ్..

కేఎంసీలోని రెవెన్యూ విభాగం నుంచి ప్రజలకు ఎదురవుతున్న ప్రధాన సమస్య డబుల్ అసెస్మెంట్ నంబర్లు. ఒకే ఇంటి నంబర్‌పై రెండు, మూడు నుంచి ఆరు ఏడు వరకు అసెస్మెంట్ నంబర్లు నమోదవుతున్నాయి. సదరు ఇంటి నంబర్‌కు ఎన్ని అసెస్మెంట్ నంబర్లు ఉంటే అన్ని పన్నులు విధిస్తున్నారు. ఒక ఇంటి నంబర్‌పై అన్ని పన్నులు రావడంతో ఆ ఇంటి యజమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఏళ్ల తరబడి బాధితులు కేఎంసీ చుట్టూ తిరుగుతున్నా అధికారులు పరిష్కారం చూపడం లేదు. నగరంలో 20 రెవెన్యూ వార్డులు ఉండగా 2 వేలకు పైగా ఇళ్లకు 2 నుంచి ఏడు అసెస్మెంట్ నంబర్లు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే అధికారులకు మాత్రం డబుల్ అసెస్మెంట్ ఇళ్లు ఎన్ని ఉన్నాయనేది కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఇటీవల వెలుగుమట్ల ప్రాంతం నుంచి 17-1-43 ఇంటి నంబర్‌కు రెండు అసెస్‌మెంట్ నంబర్లు ఉన్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ ఇంటి నంబర్‌పై ఒక అసెస్‌మెంట్ నంబర్‌కు రూ.1,000లకు పైగా పన్ను విధంచగా మరో అసెస్‌మెంట్ నెంబర్‌కు రూ.14 వేల వరకు పన్ను విధించినట్లు తెలిసింది. ఇక బోనకల్ రోడ్డులోని 19వ రెవెన్యూ వార్డులో 19-1-41 ఇంటి నంబర్‌పై మూడు అసెస్‌మెంట్ నంబర్లను నమోదు చేసినట్లు అధికారులకు ఫిర్యాదు వచ్చింది. ఇలా ఒక్కో రెవెన్యూ డివిజన్‌లో 100కు పైగా డబుల్ అసెస్మెంట్ నంబర్లు నమోదైన ఇళ్లు ఉన్నట్లు సమాచారం.

గౌడ కమ్యూనిటీ హాల్‌కు స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు, ఇంజనీర్లు

రఘునాథపాలెం: మండల కేంద్రంలోని ప్రభుత్వం గౌడ సంఘానికి కేటాయించిన స్థలాన్ని ఆదివారం సంఘం నాయకులు పరిశీలించారు. హైదరాబాద్ నుండి వచ్చిన బిల్డర్స్, ఇంజినీర్ల బృందం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన ప్లాన్ మ్యాప్‌తో పరిశీలన చేపట్టింది. ఈ సందర్భంగా గౌడ సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ... జూన్ నెలలో ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి గౌడ కులస్తులు భారీగా పాల్గొనేలా నాయకులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, జిల్లా గౌరవ సలహాదారు ఉడుగు శ్రీనివాస్‌రావు, పోతగాని కృష్ణారావు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, కార్యదర్శి బొలగాని శ్రీనివాస్, కోశాధికారి గండు యాదగిరి, నాయకులు పోతగాని వెంకన్న, ఈసీ మెంబర్ పాముర్తి నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు బొడపట్ల నాగేశ్వరరావు, సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

పెద్దాస్పత్రిలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు



లైట్ల వెలుగులో ఆస్పత్రి ఆవరణ



ఖమ్మంవైద్య విభాగం: ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. ఆస్పత్రిలో అన్ని చోట్ల అంతర్గతంగా స్ట్రీట్‌లైట్లు లేకపోవటంతో రాత్రి పూట వచ్చిపోయే రోగులకు తీవ్ర ఇబ్బందులు కలగడంతోపాటు మందుబాబులకు అడ్డాగా తయారైంది. ఇటీవల మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య ఆస్పత్రిని సందర్శించి ఆస్పత్రి అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో 64 హైమాస్ట్ లైట్లు కేటాయించగా వాటిని ఆదివారం ఆస్పత్రి చుట్టూ స్తంభాలకు బిగించడంతో ఆస్పత్రిలో అంతర్గత రోడ్లు వెలుతూరుతో వెలిగిపోతున్నాయి.

గ్రామదేవతలకు జలాభిషేకాలు



జలాభిషేకం చేసేందుకు ప్రదర్శనగా వెళ్తున్న గ్రామస్తులు

కామేపల్లి: మండలపరిధిలోని మద్రిగూడెం గ్రామంలో గ్రామ దేవతలకు ఆదివారం జలాభిషేకం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఇటీవల గ్రామంలో బొడ్రాయి, ముత్యాలమ్మ, శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా గ్రామ దేవతలకు ప్రజలు జలబిందెలతో ఊరేగింపుగా వెళ్లి నూతన విగ్రహాలకు జలాభిషేకం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

ఖమ్మం మామిళ్లగూడెం: అన్నపురెడ్డిపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 1996 నుంచి 2003 వరకు చదివిన విద్యార్థులు ముప్పై ఏళ్ల తరువాత ఖమ్మంలో ఒకే వేదికపై కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని తమకు చదువు నేర్పిన గురువులను ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ట్రాఫిక్ సీఐ సాంబశివరావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఫాతిమా మాత దేవాలయంలో పూజలు

రఘునాథపాలెం: మండలకేంద్రంలోని ఫాతిమా మాత దేవాలయంలో ఆదివారం సిల్వర్ జూబ్లీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్షభంగా గురువులు కొమరవెల్లి జోసఫ్ ఆధ్వర్యంలో విచారణ నిర్వహించగా, పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ముగాజుల నరసింహారావు, కృష్ణారావు, కొట్టే ప్రసన్న, ముత్తయ్య, నాగేశ్వరరావు, కొండ్రు ప్రభాకర్, శౌరి, కొండ్రు నాగరాజు ఉన్నారు.

నేడు తిరంగా ర్యాలీ

ఖమ్మం మామిళ్లగూడెం: ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా, భారత్ ఆర్మీ ధైర్యానికి సంఘీభావంగా సోమవారం ఖమ్మం నగరంలో తిరంగాయాత్ర నిర్వహిస్తున్నట్టు తిరంగ్ యాత్ర కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటలకు లకారం ట్యాంక్ బండ్ నుండి జాతీయవాదుల నేతృత్వంలో ప్రారంభమయ్యే ఈ ర్యాలీ సర్దార్ పటేల్ స్టేడియం వరకు కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా తిరంగార్యాలీ కార్యక్రమంలపై 26, 37 డివిజన్లలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. వీరభద్ర ప్రసాద్, సరస్వతి, కార్తీక్ శర్మ, సత్యనారాయణ, శ్యామ్, సంతోష్, నాగేంద్ర ఉన్నారు.

భూ భారతి దరఖాస్తులపై దృష్టి సారించాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నేలకొండపల్లి: తహసీల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి: భూ భారతిలో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలోని అమ్మగూడెంలో ఆదివారం పర్యటించిన సందర్భంగా స్థానిక తహసీల్దార్ వెంకటేశ్వర్లును వివరాలు అడిగి తెలుసుకున్నారు. రఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలనను శరవేగంగా చేపట్టాలని ఆదేశించారు. వాటి పరిష్కారంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. వివిధ సమస్యలపై గ్రామస్తులు మంత్రికి వినతిపత్రాలు అందించారు. అనంతరం గ్రామంలో నూతన వధువరులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, అడపాల రామారావు, గండు జానయ్య, కడియాల నరేష్ పాల్గొన్నారు.

నివాళి..

కూసుమంచి: కూసుమంచి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి భోనగిరి ఆంజనేయులు సతీమణి వెంకటవీరమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా మంత్రి పొంగులేటి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటవీరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఫీజుల పెంపు ఆలోచన విరమించుకోవాలి



మాట్లాడుతున్న రామకృష్ణ

ఖమ్మం మామిళ్లగూడెం: ఇంజనీరింగ్ ఫీజుల పెంపు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన ఆదివారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఫీజులు పెంపుతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారనుందన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న రాష్ట్రంలో కొన్ని ప్రైవేట్ కళాశాలలో తాము ఇష్టానుసారంగా కొత్త కోర్సులు ప్రవేశపెట్టి విచ్చలవిడిగా ఫీజులు దండుకునే పనిలో పడ్డాయన్నారు. ఇంజనీరింగ్ విద్య అందని ద్రాక్షగా మారుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్, గోపి, ప్రతాప్, రాకేష్, పవన్, నరేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాల్సిందే



మాట్లాడుతున్న హేమంతరావు

ఖమ్మం మామిళ్లగూడెం: కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. నగరంలో 40వ డివిజన్ మహాసభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హామీల అమలుకు రాష్ట ప్రజలు ఎదురు చూస్తున్నారని ఇప్పటికే జాప్యం జరిగిందన్న భావన, అసంతృప్తి ప్రజల్లో పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, నగర కార్యదర్శి ఎస్‌కె.జానిమియా, కార్పొరేటర్ బీజీ క్లెమెంట్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, లతాదేవి, గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, బానాల వీరబాబు, శివచరణ్, శ్రీనివాస్, మల్లేష్, లక్ష్మీనారాయణ, యానాలి సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: జూన్ 21, 22 తేదీల్లో ఆర్టీసీఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం అయినాల రాంబాబు ప్రాంగణంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ ఖమ్మం డిపో 16వ మహాసభల ప్రారంభ సూచికంగా డిపో అధ్యక్షుడు పగిళ్లపల్లి నరసింహారావు ఎస్‌డబ్ల్యూఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ ఖమ్మం డిపో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డం వెంకటయ్య, కార్యదర్శిగా గుగ్గిళ్ల రోశయ్య, కోశాధికారిగా గడ్డం అయోధ్య, ప్రచార కార్యదర్శిగా చెరుకూరి రామకృష్ణ (ఆర్కె నాయుడు) మహిళా కన్వీనర్‌గా డి.సరితలతో పాటు ఆరుగురు ఉపాధ్యక్షులు ఆరుగురు సహాయ కార్యదర్శులు మిగతా 10 మంది కమిటీ సభ్యులతో మొత్తం 27 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్, ప్రచార కార్యదర్శి తోకల బాబు, గుండు మాధవరావు, హెచ్చు బసవయ్య, డి.సరిత, వి.రమేష్, బుగ్గవీటి లింగమూర్తి, వెంకటేష్, సురేష్, గౌస్, పాషా, బాబు, శ్రీనివాస్, వీరాచారి, సీతారామయ్య, మీరా సాహెబ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మండే ఎండల్లో.. కూల్ కూల్‌గా..

- శీతల పానీయాలు, జ్యూస్‌లతో ఉపశమనం పొందుతున్న జనం
- రద్దీగా జ్యూస్ సెంటర్లు



చెరకు, బత్తాయి రసం బండి..



జ్యూస్ సెంటర్ వద్ద జనం రద్దీ

కూసుమంచి: ఎండలు మండిపోవడంతో జనాలు పగలయితే ఇళ్లకు పరిమితమవుతున్నారు. ఎండలకు, వేడి గాలులకు ప్రజలు తట్టుకోలేకపోతున్నారు. రోజురోజుకు ఎండల తీవ్రత పెరగటంతో ప్రజలు తాపాన్ని తీర్చుకునేందుకు కూడా పడరాని పాట్లు పడుతున్నారు. కొందరు కొబ్బరిబోండాలు, కూల్‌డ్రింక్‌లు, జ్యూస్‌లు, ఐస్‌క్రీమ్‌లతో దాహాన్ని, తాపాన్ని తీర్చుకుంటున్నారు. దాహంతో పాటు చలువకోసం పుచ్చ, కర్బూజా, ముంజలను తింటున్నారు. రేట్లు పెరిగినా జనం తాపం తీర్చుకునేందుకు వెనుకాడటం లేదు.

రద్దీగా జ్యూస్ సెంటర్లు..

ఎండలు మండిపోతుండగా ప్రజలు, ప్రయాణికులు ఉపశమనం పొందేందుకు జ్యూస్‌లు తాగుతున్నారు. ఇదివరకు మండల కేంద్రానికే పరిమతమవుతున్న ఈ షాపులు చాలా గ్రామాల్లో విస్తరించాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలతో పాటు వాహనదారులు జ్యూస్‌సెంటర్ల వద్ద వచ్చి పలు రకాల జ్యూస్‌లు సేవిస్తున్నారు. దీంతో జ్యూస్‌సెంటర్లు రద్దీగా మారుతున్నాయి.

మొబైల్ వాహనాల్లో...

ఎండల తీవ్రతతో చెరకురసం, నిమ్మకాయ షోడాల విక్రయాలు కూగా బగా పెరిగాయి. ఇక పిల్లలు ఎక్కువగా ఐస్‌క్రీంలు తినడానికి ఇష్టపడుతున్నారు. క్రీమ్, కోన్, చాకోబార్ , కుల్ఫీ లాంటి రకరకాల ఐస్‌క్రీంలు తింటూ వేసవి తాపాన్ని తట్టుకుంటున్నారు. ఈ జ్యూస్‌లు, ఐస్‌క్రీమ్‌ంను దుకాణాలతో పాటు మొబైల్ వాహనాలు పలువురు ఏర్పాటు చేసుకుని గ్రామాలకు వచ్చి వ్యాపారాలు సాగిస్తున్నారు. ముఖ్యంగా రహదారి కూడళ్లలో వీటిని ఏర్పాటు చేస్తుండటంతో వాహనదారులు ఇక్కడ ఆగి చల్లని చెరుకురసం, షోడాలు, ఐస్‌క్రీంలు సేవిస్తున్నారు.

ఇష్టంగా పుచ్చకాయ.. ముంజలు

ఇక చల్లదనానికి ప్రజలు పుచ్చకాయలను, ముంజలు కొనుగోలు చేసి ఇష్టంగా తింటున్నారు. ఈ మేరకు గ్రామాలకు వీటిని వ్యాపారులు తీసుకవచ్చి మరీ విక్రయిస్తుండగా రోడ్ల పక్కన పోసి అమ్ముతున్నారు. ఇక తాటి ముంజలను కూడా అక్కడక్కడ విక్రయిస్తుండగా పలువురు ఇష్టంగా తింటున్నారు.

గిరాకీ పెరిగింది..



మాది సూర్యాపేట జిల్లా, అనంతగిరి మండలం, పాలారం. నేను చెరకురసం, షోడాలు విక్రయిస్తున్నాను. నేను రోజూ నాబండిని కూసుమంచి వద్ద హైవే పక్కన పెట్టుకుని వ్యాపారం చేస్తున్నా. ఎండలు ముదిరిపోవటంతో చెరకురసం, షోడాలు తాగేందుకు ఇక్కడ చాలా మంది ఆగుతున్నారు. గిరాకీ పెరిగింది.

– మామిడి కొండయ్య, చెరకురసం వ్యాపారి

రకరకాల జ్యూస్‌లు తయారీ..



ఎండలు మండిపోతుండటంతో జనం జ్యూస్‌లు తాగేందుకు వస్తున్నారు. వారి కోసం రకరకాల చల్లని జ్యూస్‌లు తయారు చేసి ఇస్తున్నాం. ప్రయాణాలు చేసేవారు, మండలకేంద్రానికి వచ్చే వారు మా వద్దకు వస్తున్నారు. మా వ్యాపారం కూడా బాగానే సాగుతుంది.

– వాంకుడోత్ గాంధీ, జ్యూస్‌సెంటర్ నిర్వాహకుడు